TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 116 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.20.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## రిమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కు సన్మానించిన దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్



సన్మానిస్తున్న దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన సిరాజోద్దీన్ దుర్గం శేఖర్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల రిమ్స్ కళాశాలలో ఏఓగా విధులు నిర్వహించి ఏడీగా పదోన్నతి పొందారు. మరిన్ని ఉన్నతపదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆసుపత్రి కార్యాలయ సూపరిండెంట్ గోపి, మహేందర్, సీనియర్ అసిస్టెంట్స్ రోహిత్ సింగ్, అభిషేక్, ఆఫీస్ సిబ్బంది నరేష్,

బండా శ్రీనివాస్, విక్రమ్ మమత, పద్మ హేమలత రాజేశ్వర్, రాజేశ్వరి, మహేందర్, మోహన్, అనుదీప్, రాజు, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8 నాటికి మహిళా విధానం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి మహిళల కోసం కొత్త విధానానికి రూపకల్పన చేయనున్నట్టు మహిళా సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమెన్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌ను ఆమె ప్రారంభించారు. కాన్ఫరెన్స్‌లో మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, ఇండిస్టియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఉమెన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, సీనియర్ ఐఏఎస్ అధికారులు సీతాలక్ష్మి, అనిత రామచంద్రన్, జి సృజన, శృతి ఓజా, పౌరసరఫరాలశాఖ కమిషనర్ ప్రియాంకా ఆల, అదనపు డీజీ అభిలష్ బిస్త్‌తో పాటు పలువురు మహిళా ఐపీఎస్‌లు, బాలల హక్కుల కమిషన్ సభ్యులు, నిపుణులు, మేధావులు, సామాజికవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను పూర్తిగా తొలగించేందుకు నిపుణులు, మేధావులు, అధికారులు ఇచ్చే సూచనలు అత్యంత ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం, భద్రత కోసం చట్టాలు ఉన్నప్పటికీ, సమాజపు పోకడల కారణంగా అవి ప్రాక్టికల్‌గా అమలుకావడంలో సమస్యలు వస్తున్నాయని చెప్పారు. పని ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొనే సమస్యలను చెప్పుకునే అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్చ రాజకీయ కార్యక్రమం కాదనీ, మహిళల భవిష్యత్తును నిర్ణయించే చారిత్రక ఘట్టం అని మంత్రి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, ఉద్యోగాలు, భద్రత వంటి రంగాల్లో మహిళలకు ఎలాంటి సౌకర్యాలు అవసరమో తెలుసుకుని, సమగ్ర నివేదిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో వచ్చిన సూచనలు, సలహాలు ఆధారంగా త్వరలో విస్తృత స్థాయి సదస్సును ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆడపిల్లల ఆరోగ్యం, వంద శాతం విద్య సాధన, మహిళల ఆర్థిక స్వావలంబన, మాతత్వ సెలవులు ప్రయివేటు రంగంలోనూ అమలయ్యేలా చూడటం, తండ్రులూ పిల్లల పెంపకంలో భాగస్వామ్యం కావడం వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. పాఠశాలల్లో అమ్మాయిలను గౌరవించే సంస్కారాన్ని పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. మహిళలు "నా ఆరోగ్యం–నా బాధ్యత" అనే భావనతో ముందుకు రావాలనీ, వారికి తగిన ఆరోగ్య అవగాహన కల్పించే దిశలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిపుణులతో సబ్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి, ప్రత్యేక సమస్యలున్న ప్రాంతాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, వాటి పరిష్కార మార్గాలను గుర్తించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ సమావేశం తెలంగాణలో మహిళా సాధికారతకు పునాది వేసే తొలి మెట్టుగా నిలిచిపోతుందని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు. రేపటి తరం కోసం నేటి మేధోమదనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. తెలంగాణను మహిళా సాధికారతలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ సమావేశం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## "ఈ అవార్డు మనందరి కృషి ఫలితం" జిల్లా కలెక్టర్ రాజర్షి షా






కలెక్టర్ కు స్వాగతం పలుకుతున్న అదనపు కలెక్టర్ శ్యామల దేవి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జల సంరక్షణలో ఆదర్శంగా నిలిచి రాష్ట్రపతి అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, సోమ రాజేశ్వర్ పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు. అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు భారీగా చేరుకుని కలెక్టర్‌ను అభినందించారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్ నుండి క్యాంప్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గుస్సాడి నృత్యాలు, బతుకమ్మ, బోనాల నృత్యాలు, మహిళల సందడి, అధికారులు, సిబ్బంది ఉత్సాహపూర్వకంగా పాల్గొనడం వలన ర్యాలీ సందడి వాతావరణాన్ని సృష్టించింది. కలెక్టర్ దంపతుల పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ జాతీయ పురస్కారం వ్యక్తిగతంగా నాది కాదని, మనందరి కృషి, నిబద్ధతకి వచ్చిన గుర్తింపు అన్నారు. ఆదిలాబాద్ ప్రజల ప్రేమ, సత్కారం తనకు అపారమైన ఉత్సాహాన్ని ఇచ్చిందని చెప్పారు. అక్షరక్రమంలో ముందే ఉండే ఆదిలాబాద్, అభివృద్ధిలో కూడా ముందువరుసలో ఉండేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అమలైన రైన్వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, చెరువుల పునరుద్ధరణ, లోతుదిద్దడం, వాటర్ స్మార్ట్ విలేజ్ కార్యక్రమాలు, గ్రామ జల్ కమిటీల భాగస్వామ్యం, పాఠశాల స్థాయిలో నీటి సంరక్షణ ప్రచారం వంటి విస్తృత చర్యల ఫలితంగానే ఈ జాతీయ గుర్తింపు లభించిందని వివరించారు. దక్షిణ జోన్‌లో మొదటి స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని, కేంద్రం ప్రకటించిన రూ. 2 కోట్లు జల సంరక్షణలో మరిన్ని వినూత్న కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు. న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అత్యంత గౌరవకరమైందని చెప్పారు. ఈ పురస్కారం మనందరికీ ప్రేరణ. ఆదిలాబాద్‌ను దేశవ్యాప్తంగా జల సంరక్షణకు ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం అని కలెక్టర్ హామీ ఇచ్చారు. ర్యాలీ అనంతరం క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, అధికారులు మరియు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ పండుగలా జరపాలి: సీఎం రేవంత్ రెడ్డి






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు, జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని దాదాపు ఒక కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. "మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి" పేరిట గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల, పట్టణాలలో 35 లక్షల చీరలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మహిళా సమాఖ్య సభ్యులు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీరలు అందేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని సీఎం పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాలలు వంటి పలు రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అద్దె బస్సులు కేటాయించి మహిళలను యజమానులుగా మారుస్తున్నామని తెలిపారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం ప్రకటించారు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాలకు సభ్యులైన ప్రతి మహిళతో పాటు 18 ఏళ్లు నిండిన అన్ని మహిళలకు చీరలు అందేలా విభాగాలు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు జిల్లాకు 1,70,331 చీరలు కేటాయించగా, అందులో 1,14,681 చీరలు చేరుకున్నాయని, మిగతా 55,650 చీరలు త్వరలోనే అందనున్నాయని తెలిపారు. చీరలను సురక్షితంగా నిల్వ చేయాలని, నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9లోపు పంపిణీ పూర్తి చేసి, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుండి 8 వరకు కార్యక్రమం నిర్వహించాలన్నారు. చీరలు పొందిన మహిళల వివరాలను ఫేస్ రికగ్నిషన్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరలో పూర్తిచేయనున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకుల నిర్మాణానికి అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్, కుమార్ కుమార్, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఏపీడీ చరణ్ దాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, మండల మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

సారంగాపూర్ : భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లిన గొప్ప వ్యక్తి భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భోల్లోజి నర్సయ్యలు అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లిన ఘనత ఇందిరమ్మకే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దశరథ రాజేశ్వర్,రాజ్ మహమ్మద్,నర్సారెడ్డి,నారాయణ రెడ్డి,జగదీశ్వర్, నవీన్ రెడ్డి,భోజన్న, ముత్యం,చిన్నయ్య,పోతన్న, భూమన్న కాంగ్రెస్ పార్టీ



# జిల్లాలో మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి కార్యక్రమం కింద చీరల పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తెలిపారు.








అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖల అధికారులు కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని 13,612 స్వయం సహాయక సంఘాలకు చెందిన 1,48,052 మంది మహిళలకు చీరలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 1,04,379 చీరలు జిల్లాకు చేరినట్లు తెలిపారు. పంపిణీ షెడ్యూల్‌ను ఖరారు చేసి, లబ్ధిదారుల ఆధార్, ఫోటో, అవసరమైన వివరాల నమోదును తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. చీరల పంపిణీని సమన్వయంతో, పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు ఈ సమావేశంలో డీఆర్డీఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ రాజు, APM, DPM, మండల సమైక్య అధ్యక్షురాలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు షాక్ !

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గుడిహత్నూర్ మండల నాయకుడు కాడే పిరాజి

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నేరడిగొండ పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గుడిహత్నూర్ మండల బిఆర్ఎస్ నాయకుడు కాడే పిరాజి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన పిరాజి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన నుంచి బోథ్ నియోజకవర్గంలో ఆడే గజేందర్ చేస్తున్న అభివృద్ధి చూసి ఈ రోజు ప్రజా పాలనలో భాగస్వామ్యం అవ్వాలని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని, రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆడే శీల, నాయకులు యండి సద్దాం,సోలంకి బివాజి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆడే గజేందర్

# సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు






సమాచార చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

నిర్మల్ జిల్లా కుబీర్ నవంబర్ 19 కుబీర్ మండలం నిగ్వా ప్రభుత్వ పాఠశాలతో పాటు కుబీర్ ప్రభుత్వ పాఠశాల లో ఆర్ టి ఐ సామాజిక కార్యకర్తల ఫోరం తెలంగాణ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సును ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సయ్యద్ కలీం మాట్లాడుతూ విద్యార్థులు సమాచార హక్కు చట్టం పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని దరఖాస్తు చేసే విధానం మొదటి అప్పీలు రెండవ అప్పీలు ఎలా చేయాలి అనే పరిజ్ఞానం కలిగి ఉంటే పారదర్శకత జవాబుదారీతనం పెరుగుతుందని తెలిపారు ప్రతి భారతీయ పౌరుడు ఈ చట్టాన్ని వినియోగించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేయాలని తెలిపారు

లోకాయుక్త చట్టం వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ హెచ్ ఎం గంగాధర్ సారంగాపూర్ మండల బాధ్యులు సయ్యద్ ఆబిద్ అలీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బోస్రా మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బజార్ హత్నూర్ మండలంలోని బోస్రా గ్రామ మాజీ సర్పంచ్ సొంటకే లక్ష్మణ్ ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ వారి ఇంటికెళ్ళి పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట నాయకులు బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, ఉప అధ్యక్షుడు రాథోడ్ నందు, సీనియర్ నాయకులు జలై జాకు, పాక్స్ డైరెక్టర్ గవ్వల రాజు యాదవ్, నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, ఆత్మ డైరెక్టర్లు పసుపు రమణ, కనిందే మాధవ్ నాయకులు జంగు బాపు, కళ్ళెం విఠల్, జాదవ్ గణేష్, సయ్యద్ సల్మాన్,సురేష్,

దేవేందర్, సూర్యవంశీ పండురంగ్, రాథోడ్ రమేష్, రాం కిషన్, జెల్కే ముకుంద్, రాథోడ్ గోవింద్, ఆకుల సుభాష్, గంగాధర్ పండు,దేవేందర్, యండి సద్దాం, గజ్జెల అశోక్ తదితరులు ఉన్నారు

# ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

## ఇందిరా భవన్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు







జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 19: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఓల్డ్ బస్టాండ్ వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు.ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.తన ఇంటినీ ఇందిరా భవన్ గా మార్చి, ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారని నాయకులు అన్నారు. ఆహార కొరత ను తీర్చేందుకు హరిత విప్లవం తీసుకొచ్చిన ఘనత ఇందిరా గాంధీ కి దక్కిందన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..దేశ స్వతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలు త్యాగం చేస్తే, స్వతంత్ర్యం అనంతరం దేశ సమగ్రత, ఐక్యత కోసం తన ప్రాణాలు త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీ అన్నారు,చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసం కృషి చేశారు.

ప్రతి గ్రామ గ్రామాన భూసేకరణ చేసి, ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టి ఇల్లు నిర్మించి ఆత్మ గౌరవం కాపాడారు.దున్నే వాడిదే భూమి అనే నినాదం తో భూములు పంపిణీ చేశారు.నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరా గాంధీ పథకాలు ఆదర్శం.గత ప్రభుత్వం పాలనలో గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగు అయింది.కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తూ, నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యం ఉచిత గృహ విద్యుత్ అందించి అండగా నిలిచింది. ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ప్రమాదకర రసాయనాలతో కల్తీ కల్లు తయారు

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

## పట్టించుకోని అధికారులు

## చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు



కల్తికల్లును తయారు చేస్తున్న దృశ్యం

నిర్మల్ ప్రతినిధి ( అమృత్ తెలంగాణ )నవంబర్ 19 నిర్మల్ జిల్లాలో కల్తీ కల్లు కలకలం రేపుతోంది. తాటి ఈతచెట్లు లేకున్నా ప్రతి గ్రామల లో తెల్లకల్లు దుకాణం వెలిసింది. వివిధ రకాల ప్రమాదకర కెమికల్స్ ఉపయోగించి కల్తీ కల్లు తయారు చేస్తున్నారు. వీటిలో కలిపే కెమికల్స్ మోతాదు పెరిగిన సమ యంలో అది ప్రాణాంతమయ్యే ప్రమాదం ఉంటుం ది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని వివిధ గ్రామాలప్రాంతంలో చాలా మంది కొన్నేళ్లుగా ఈ కల్తీ కల్లుకు బానిసలవుతున్నట్లు తెలుస్తోంది. కల్తీ కల్లు ఉత్పత్తులపై పోలీసుల ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు తూతూమంత్రంగా ఉంటు న్నాయని, ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మెరుగైన సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు.

# నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 19: ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. ఇటీవల పట్టణంలో మహదేవ్ ఆసుపత్రి ప్రారంభం జరగగా ఆసుపత్రి వైద్యులు దీపక్ ఆహ్వానం మేరకు బుధవారం ఆస్పత్రిని సందర్శించారు. ఆసుపత్రికి వచ్చిన సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘును ఆస్పత్రి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు మాట్లాడుతూ.కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రజలకు అందించడానికి నూతనంగా ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లేకుండా వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# హైదరాబాద్, నిర్వహించిన 21వ విడత


# PM కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల కార్యక్రమం





సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ హైదరాబాద్, నిర్వహించిన 21వ విడత PM కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన దేశవ్యాప్తంగా జరిగిన వెబ్‌కాస్ట్ సమావేశాన్ని రాజేంద్రనగర్ లోని ICAR - నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (NAARM) ప్రాంగణంలో వీక్షించారు. ICAR-NAARM వారి ఆహ్వానం మేరకు, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు రైతుల ఆర్థిక భద్రతను బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. రైతులకు లబ్ధి చేకూరే విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేస్తామని తెలిపారు. రైతు సమాజం అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ వెబ్‌కాస్ట్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు.






మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 19: జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్స్ లో ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025-26 రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పాల్గొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి వచ్చే నెల డిసెంబర్ 6, 7 తేదీల్లో హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి లీగ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు,వెంకట రమణ,కోచ్ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 19: కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సాయి శ్రీనివాస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది మరియు రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నరసింగ రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరా గాంధీ సద్భావన అవార్డు గ్రహీత సాయి శ్రీనివాస హాస్పిటల్ చైర్మన్ అండ్ ఫౌండర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీ బెజ్జరప్ శ్రీనివాస్, హాస్పిటల్ మేనేజ్మెంట్ శ్రీ అవుట్ల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఆఫీస్,కంభ సురేష్, హాస్పిటల్ ఎండి డాక్టర్ వెంకట సాయి,హాస్పిటల్స్ సిబ్బంది నితిన్ కుమార్, శ్రీకాంత్,మణింద్ర,మనిషా, సింధుజ,దీపిక,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల,మెట్ పల్లి మార్కెట్ యార్డులు పరిశీలించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.





కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 19: కోరుట్ల,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు.యార్డులో నిల్వ ఉన్న మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించి అక్కడి పరిస్థితులు స్వయంగా చూశారు.ఈ సందర్భంలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు.మొక్కజొన్న పంటను విక్రయించి 20 రోజులకు పైగా అయినా చెల్లింపులు జరగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్యేతో వాపోయారు..ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న కొన్ని విధానాల కారణంగా చెల్లింపులలో జాప్యం జరుగుతూ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని రైతులు తెలిపారు.రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దగ్గరగా గమనించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వేలిముద్ర విధానం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి,కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సిబ్బంది, యంత్రాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, ధాన్యం కొలిచిన వెంటనే డిజిటల్ ఎంట్రీలు పూర్తి చేసి చెల్లింపుల ప్రక్రియ వేగవంతం చేయాలని,రైతులకు నష్టం కలిగించే విధానాలను వెంటనే పునఃసమీక్షించాలని అధికారులను ఆదేశించారు.అలాగే, మార్కెట్ యార్డులో పారిశుధ్యం, తూకం యంత్రాల పని తీరు, గోదాముల స్థితి వంటి పలు అంశాలను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని విక్రయించేలా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు.

# పాఠశాల కు పురిఫైడ్,నిటి ట్యాంక్ అందచేత



పురిఫైడ్ అందచేస్తున్న దృశ్యం



వాటర్ ట్యాంక్ ను అందిచిన గంగపుత్ర యుత్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 19 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో ప్రాథమిక పాఠశాల (బండమిది బడి) విధ్యర్థుల కు తాగునీరు అందిచాలని బుదవారం 2005- 06 పదవతరగతి పుర్వవిధ్యరుల అధ్వర్యంలో పురిపైడ్,గంగపుత్ర యుత్ అధ్వర్యంలో నిటి ట్యాంక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగమణి కీ ఎర్పాటు చేసి అందచేశారు. యువకులను పలువురు అభినందించారు.

# శుభకార్యలు పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ లోని తిరుమల క్లాసిక్ గార్డెన్ లో జరిగిన అదవార్ వెంకటేష్ – వాణిల కుమారుడు రంజిత్ కుమార్ – మేఘన ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి. వారివెంట మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, NSUI మండల అధ్యక్షులు మరసుకోలా గౌతమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ sk అలీమ్, తదితరులు ఉన్నారు.



# దేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన ఇందిరాగాంధీ సేవలు దేశం ఎన్నటికీ మరువలేనివి

## ఇందిరాగాంధీ స్ఫూర్తితో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకెళుతోంది : బోరంచు శ్రీకాంత్ రెడ్డి




నివాళులు అర్పిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు




మీడియాతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని మావల లోని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె దేశ ప్రధానిగా చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయమని అన్నారు. నాలుగుసార్లు ప్రధానిగా పనిచేసిన మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి గా ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన, బ్యాంకుల జాతీయకరణ వంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని అన్నారు. మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏ విధంగా తమ తమ రంగాల్లో వృత్తి, వ్యవహారపరంగా ఎలా ఉండాలనేదానికి ఇందిరా గాంధీ ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, NSUI మండల్ అధ్యక్షులు మరసుకోలా గౌతమ్, వర్కింగ్ ప్రెస్టేండ్ కుదురుపాక సురేష్, టౌన్ voice ప్రెస్టేండ్ sk అలీమ్, మాజీ co –ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, సీనియర్ నాయకులు రెండ్ల రాజన్న, కొరటి ప్రభాకర్, రహీమ్ ఖాన్, అన్నం సంటెన్న, ఇమ్రాన్ ఖాన్, md వసీం, తదితరులు పాల్గొన్నారు..

# పోలీసు వాహనంలో అనుమతి లేకుండా వీడియో చిత్రీకరించిన ఇద్దరిపై కేసు నమోదు, అరెస్టు - ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐబి సునీల్ కుమార్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అనుమతి లేకుండా పోలీసు వాహనంలో కూర్చుని దిగుతున్న సమయంలో వీడియోలను చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన యువకులు.

నిందితుల్లో ఒకరు మైనర్.

విధులలో నిర్లక్ష్యంగా ఉన్న పోలీసు సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు.

నిందితులు

1) షేక్ ఫయాజ్, ఖానాపూర్, ఆదిలాబాద్.

2) మైనర్, ఆదిలాబాద్.

పోలీసు వాహనంలో రీల్ చిత్రీకరించి పోలీసుల పరువు ప్రతిష్ట లకు భంగం కలిగించే వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏరోడ్రం వద్ద ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, పెట్రోలింగ్ వాహనం ముందుకు వెళ్లే పరిస్థితిలేని సమయంలో, అదే అదునుగా ఇద్దరు యువకులు ఆగి ఉన్న పోలీసు వాహనంలో అనుమతి లేకుండా కూర్చుని, దిగుతున్న సమయంలో అధికారి అనుమతి పొందకుండా వీడియోలను చిత్రీకరించి వాటిని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు.

చట్ట విరుద్ధంగా వ్యవహరించిన ఇద్దరిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో 714 /2025 %బ/ంవ౩ 329(4),292 దీబీూ% ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు పరువు ప్రతిష్టలను భంగం కలిగించేలా వ్యవహరించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# చెక్కును పంపిణీ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ మండలంలోని తమ నివాసంలో బోథ్ మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన లాలి బాయి జాదవ్ కి 13,500 వేల రూపాయల చెక్కును వారికి అందించారు వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు..!!



# శీతాకాలంలో రహదారులపై పొగమంచు వల్ల వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి.

**జాగ్రత్త లతో ప్రమాదాల నివారణ సాధ్యం.**

**ప్రమాదాల నివారణ కై జిల్లా పోలీసులు రోడ్ సేఫ్టీ క్లబ్ ప్రారంభం.**

**అప్రమత్తతో ఉంటూ రోడ్డు ప్రమాదాలను అరికడదాం. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా నందు శీతాకాలం ప్రారంభం సందర్భంగా తెల్లవారుజామున తీవ్రమైన పొగ మంచు ఏర్పడుతోంది. దీనివల్ల రహదారులపై కనుచూపు 10%-%20 మీటర్లకే పరిమితమవుతూ, వాహనాలు ఒకదానికొకటి చూడకముందే ఢీకొనే సంఘటనలు సంభవించే అవకాశాలు ఉన్నందున, అదేవిధంగా దీనికి తోడు డ్రైవర్లు నిద్రలేమితో (%ఎతీశీఅం%) వాహనాలు నడపడం, అలాగే కొంతమంది తమ వాహనాలను ప్రధాన రహదారులపై ఎలాంటి లైట్లు లేదా రిఫ్లెక్టివ్ గుర్తులు లేకుండా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారాలు ఎక్కువ శాతం. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శీతాకాలంలో ప్రజలు పాటించాల్సిన సూచనలు ఈ క్రింద వెల్లడించారు:

పొగ మంచుతో కూడిన వాతావరణంలో డ్రైవర్లు పాటించవలసిన జాగ్రత్తలు

1. అవసరం లేని ప్రయాణాలు మానుకోవలి: పొగ మంచు అత్యధికంగా ఉన్న సమయాల్లో (ఉ. 4 గంటల నుండి 8 గంటల వరకు, రా. 10 గంటల తరువాత)

ప్రయాణాలను వీలైనంత వరకు తగ్గించుకోవాలి.

2 హెడ్‌లైట్లు తప్పనిసరిగా లో బీమ్‌లో ఉంచాలి: హై బీమ్ పొగ మంచులో ప్రతిబింబించి మరోవైపు మనముందున్న రహదారిని కనబడకుండా చేస్తుంది.

3.ఫాగ్ లైట్లు ఉంటే వాటిని ఉపయోగించాలి: ఇవి రహదారికి తక్కువ ఎత్తులో వెలుగునిస్తూ ముందున్న భాగాన్ని స్పష్టంగా కనిపించేలా చేస్తాయి.

4.సేఫ్టీ డిస్టెన్స్ పాటించాలి: ముందున్న వాహనం నుండి సాధారణ కంటే మూడు రెట్లు ఎక్కువ దూరం పాటించాలి.

5.ఆకస్మిక బ్రేకులు వేయకుండా ఉండాలి. బదులుగా నెమ్మదిగా, తక్కువ వేగంతో డ్రైవింగ్ చేయాలి.

6.స్టే ఇన్ లైన్ డ్రైవింగ్: రోడ్ మార్కింగ్ లైన్స్ కనబడకపోయినా రహదారి అంచులను అనుసరిస్తూ డ్రైవింగ్ చేయాలి.

7.అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే హాజర్డ్ లైట్లు ఆన్ చేయాలి: ప్రయాణ సమయంలో నిరంతరం హాజర్డ్ లైట్లు ఆన్ చేయడం ఇతర డ్రైవర్లను గందరగోళానికి గురిచేస్తుంది.

నిద్రలేమి (%ణతీఅజవతీ ఖీఫ్అస్త్రబవ%) ప్రమాదకరం

1. నిద్రపోకుండా వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం.

2. రాత్రిపూట దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు ప్రతి 2 గంటలకు 10 నిమిషాలు తప్పనిసరిగా విరామం తీసుకోవాలి.

3. తీవ్రమైన అలసట, కళ్లెదురుగా మసకగా కనిపించడం, తరచుగా ఆవులింతలు %-% ఇవి నిద్రలేమికి సంకేతాలు. ఈ పరిస్థితుల్లో వెంటనే వాహనాన్ని ఆపి విశ్రాంతి తీసుకోవాలి.

రహదారులపై వాహనాలు నిలిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

1 ప్రధాన రహదారుల మధ్యలో వాహనాలు పార్క్ చేయరాదు.

2.అత్యవసరమైనప్పుడు రహదారి అంచున పార్క్ చేసి, హాజర్డ్ లైట్లు ఆన్ చేయాలి

వాహనం వెనుక భాగంలో ప్రతిబింబించే ట్రైయాంగిల్ (%తీవటశ్రీవష్అజవ్ తీఋఅస్త్రశ్రీవ%) ను కనీసం 20 - 30 మీటర్ల దూరంలో ఉంచాలి

3. రాత్రిపూట లేదా పొగ మంచు కురిసే సమయంలో రిఫ్లెక్టివ్ టేపులు, స్టికర్లు ఉన్న వాహనాలు ప్రమాదాన్ని తీవ్రంగా తగ్గిస్తాయి.

పాదచారులు, బైక్ రైడర్లకు సూచనలు

1. రాత్రి సమయంలో నల్లటి బట్టలు ధరించ కూడదు తద్వారా వేరే వాహనాలకు కనిపించడంలో ఇబ్బంది కలుగుతుంది.

2. బైక్‌లపై రిఫ్లెక్టివ్ జాకెట్లు, హెల్మెట్ పై రిఫ్లెక్టివ్ స్టికర్లు తప్పనిసరిగా ఉపయోగించాలి.

3. రహదారిని దాటేటప్పుడు రెండు వైపులా జాగ్రత్తగా పరిశీలించి దాటాలి, ఆకస్మికంగా రోడ్డుపైకి రావద్దు.

జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యలు

నూతనంగా జిల్లాలో రోడ్ సేఫ్టీ క్లబ్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రమాదాల నివారణ కె చర్యలు చేపడుతున్నారు.

జిల్లాలోని ప్రధాన రహదారులపై రాత్రి ప్రత్యేక నైట్ పెట్రోలింగ్ బృందాలను నియమిస్తున్నారు.

పొగ మంచు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నియంత్రణ చర్యలు చేపడుతున్నారు.

ప్రమాదకర ప్రదేశాల్లో స్పీడ్ కంట్రోల్ డ్రైవ్స్, డ్రంక్ %ఱ% డ్రైవ్, ఓవర్‌స్పీడ్ చెక్కింగ్ మరింత ముమ్మరం చేయబడుతున్నాయి.

రహదారిపై నిలిచిన, చెడిపోయిన వాహనాలను వెంటనే తొలగించే చర్యలు తీసుకోమని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు.

సమగ్ర ప్రజల బాధ్యతాయుతమైన సహకారం కీలకం

పోలీసులు చేపడుతున్న చర్యలతో పాటు ప్రజల సహకారం అత్యంత కీలకం. ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. శీతాకాలం మొత్తం ఈ సూచనలు కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

## సోషల్ మీడియా వినియోగ దారులు బాధ్యతాయుతంగా నడుచు కోవాలి సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



సోషల్ మీడియా వేదికలపై ఎవరైనా అనుచిత లేదా గౌరవం దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసినా, అలాంటి ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా లిఎస్పీ డా.జి. జానకి షర్మిల స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేస్తూ...

సోషల్ మీడియాను వినియోగించే ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా వినియోగించాలి. వ్యక్తులు, ప్రభుత్వ సంస్థలు, మహిళలు, చిన్నారులు, వర్గాలు, ధార్మిక భావాలు, ప్రభుత్వ అధికారులు మొదలైన వారిపై అనుచిత వ్యాఖ్యలు, తప్పుడు వార్తలు లేదా అపోహలు పుట్టించే పోస్టులు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని అన్నారు.

ఎవరైనా తప్పుడు వార్తలు చేసినా,లేదా ఒకరి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా... వారు శిక్షార్హులే అని హెచ్చరించారు.సామాజిక శాంతి భద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఏదైనా అనుమానాస్పద పోస్టులు గమనించినప్పుడు వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలియజేశారు.


## తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీవి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

## అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!

ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్‌మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్‌మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్



అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొద్దు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొద్దు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

## హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది




## ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోక మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్థమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com